ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



జగిత్యాల జిల్లా వార్తలు

3★★

బుధవారం 24 జనవరి 2024

గ్రామపంచాయతీలో అక్రమాలపై ఫిర్యాదు

మల్యాల, జనవరి 23: మల్యాల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో కొన్నాళ్లుగా అవినీతి అక్రమాలకు పాల్పడ్డారంటూ మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పంచాయతీ భవనంలోని కాంప్లెక్స్‌లోని దుకాణాలను, వాటర్‌ప్లాంట్‌ను ఎలాంటి టెండర్ లేకుండా అద్దెకు ఇచ్చారని, అంగడిబజార్‌లో గణపతి మండపాన్ని బస్‌షెల్టర్‌గా మార్చి పంచాయతీ నిధులను ఖర్చుచేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామంలో సీసీ రోడ్లను నాసిరకంగా నిర్మించారనే తదితర మరిన్ని ఆరోపణలతో కూడిన ఫిర్యాదును కలెక్టర్‌కు అందజేశారు. ఇక్కడి అవినీతి అక్రమాలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వారిలో మాజీ ఎంపీపీలు దారం ఆదిరెడ్డి, దొంగ ఆనందరెడ్డి, మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఆగంతపు వంశీధర్ ఉన్నారు.

నేడు జిల్లాకు మంత్రులు శ్రీధర్ బాబు, సురేఖ రాక

జగిత్యాల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ధర్మపురి, జగిత్యాల ప్రాంతాలలో ఈనెల 24వ తేదీన రాష్ట్ర శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ పర్యటించనున్నట్లు ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మపురి లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జగిత్యాల పట్టణానికి రానున్నట్లు వివరించారు. పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్ చౌరస్తా నుంచి పొన్నాల గార్డెన్ వరకు స్వాగత ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. పొన్నాల గార్డెన్స్‌లో మంత్రులు శ్రీధర్‌బాబు, కొండ సురేఖలకు సన్మాన కార్యక్రమం జరుపుతున్నామని వివరించారు.

భరోసా సెంటర్ ఏర్పాటుకు చర్యలు : ఎస్పీ



భవనాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

జగిత్యాల టౌన్, జనవరి 23 : జగిత్యాల జిల్లాలో త్వరలో భరోసా సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో భరోసా సెంటర్ ఏర్పాటుకు ఎంపిక చేసిన భవనాన్ని మంగళవారం పోలీస్ అధికారులతో కలిసి ఎస్పీ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వేధింపులు, నిరాధరణకు గురైన బాధిత మహిళలకు ఒకే చోట మెడికల్, న్యాయ సలహా, వైద్యం, కౌన్సిలింగ్ ఇలా అన్ని వసతులతో కేంద్రాన్ని ఏర్పాటుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, డీఎస్పీ వెంకట స్వామి తదితరులు ఉన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్

వెల్గటూర్, జనవరి 23: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ సూచించారు. మంగళవారం కోటిలింగాల కాలనీ లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాల పరిసరాలు, పడక గది, వంట గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఎక్కువగా చర్మ వ్యాధులు సోకినట్లు గుర్తించామన్నారు. 49 మంది విద్యార్థులకు చికిత్స అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఒకరి దుస్తులు ఒకరు వేసుకోవడం, ఒకరి సబ్బులు మరొకరు వాడడం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్, ప్రిన్సిపాల్ రాజేశం, సీహెచ్‌వో జగన్నాథం, డాక్టర్ స్వప్న, హెల్త్ సూపర్‌వైజర్ చంద్రలీల, వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

రాయికల్, జనవరి 23: మంలంలోని ఇటిక్యాల మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీధర్ తెలిపారు. ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అని పేర్కొన్నారు. పాఠశాలలో 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని వివరించారు. ఫిబ్రవరి 22వ తేదీతో గడువు ముగియనుందని పేర్కొన్నారు. ఫిబ్రవరి 7వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. మండలంలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



మూడేళ్లుగా ఒకే స్థానంలో ఉన్న అధికారులపై దృష్టి

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈసీ ఆదేశం

బదిలీలకు రంగం సిద్ధం

జగిత్యాల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కీలకమైన వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఏళ్లుగా పాతు కుపోయిన అధికారులు, ఉద్యోగుల బదిలీకి రంగం సిద్ధమవుతోంది. పలువురు అధికారులు సుమారు పదేళ్లుగా ఒకే సీటులో ఉండడం, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటున్నారనే ఆరోపణలున్నాయి. దీనికితోడు త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిల్లాలో వివిధ ప్రభుత్వ విభాగాల్లో మూడేళ్లుగా ఒకే స్థానంలో పని చేస్తున్న అధికారులను బదిలీ చేయాలని ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.

ఇందుకు అనుగుణంగా బదిలీల మార్గదర్శ కాలను సైతం విడుదల చేసింది. ఈనెలాఖరులోగా బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. దీంతో జిల్లాలో మూడేళ్లుగా ఒకే సీటులో పాతుకుపోయిన అధికారులతో పాటు సొంత జిల్లాలో పనిచేస్తున్న అధికారులు, గతంలో జరిగిన ఎన్నికల్లో పలు ఆరోపణలు, ఫిర్యాదులు ఎదుర్కొన్న అధికారులు, జూన్‌లోగా పదవీ విరమణ చేయనున్న అధికారులు ఇలా పలు జాబితాలను సిద్ధం చేయడంపై ఉన్నతాధికారులు కసరత్తులు చేస్తున్నారు. జిల్లాలో సుమారు ముప్పాతిక మందికిపైగా కీలక అధికారులు బదిలీ కానున్నట్లు ఉద్యోగ వర్గాల్లో చర్చలు జరు గుతున్నాయి.

మూడేళ్లుగా ఉన్న అధికారుల జాబితాపై కసరత్తు...

జిల్లాలో మూడేళ్లుగా కీలక పోస్టుల్లో విధులు నిర్వ హిస్తున్న అధికారుల జాబితాను రూపొందించడానికి ఉన్నతాధికారులు కసరత్తులు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ప్రాథమికంగా జాబితాను రెడీ చేశారు. దీని పై పరిశీలన జరిపి ఉన్నతాధికారుల విచారణ అనంతరం తుది జాబితాను రూపొందించడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో రెవెన్యూ శాఖలో మెట్‌పల్లి ఆర్‌డీవో, పంచాయతీ రాజ్ శాఖలో డీఆర్‌డీవో, డీఆర్‌డీఏ శాఖలో ఈజీఎస్ ఏపీడీ, అడిషనల్ డీఆర్‌డీవో, వ్యవసాయ శాఖలో జిల్లా వ్యవసాయ అధికారి, బీసీ వెల్ఫేర్ శాఖలో డీబీసీడీవో, స్టేట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్‌లో జిల్లా ఆడిట్ అధికారి, స్కూల్ ఎడ్యుకేషన్ శాఖలో డీఈవో, ఉపాధి కల్పనా శాఖలో డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ అధికారిలు ఉన్నారు. అదే విధంగా అబ్కారి శాఖలో జిల్లా ఎక్సయిజ్ అధికారి హైద్రాబాద్‌లో లేబల్స్, డిస్టిలరీ విభాగంలో అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీ అయినప్పటికీ జిల్లాలో బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

అటవీ శాఖలో జిల్లా ఫారెస్టు అధికారి, ఉద్యానా వనశాఖలో జిల్లా హార్టీకల్చర్ అధికారి, గృహ నిర్మాణ శాఖలో హౌజింగ్ డిప్యూటీ ఈఈ, ఇంటర్ విద్యాశాఖలో జిల్లా నోడల్ అధికారి, లీగల్ మెట్రోలాజీలో జిల్లా లీగల్ మెట్రోలాజీ అధికారి, మెడికల్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో డీఎంహెచ్‌వో, మైన్స్ అండ్ జియోలాజీలో మైన్స్ అండ్ జియోలాజీ జిల్లా అధికారి, మైనార్టీ వెల్ఫేర్ విభాగంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో జిల్లా ప్లానింగ్ అధికారి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్‌లో డీపీఆర్ ఈ, రోడ్స్ అండ్ బిల్డింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఆర్‌అండ్‌బీ ఈఈ, ఎస్‌సీ కార్పొరేషన్‌లో ఎస్‌సీ కార్పొరేషన్ ఈడీ, ఎస్‌సీ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో డీఎస్‌సీడీఓ, కాలేజ్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో జిల్లా స్పోర్ట్స్ అధికారి, సర్వే సెటిల్‌మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డు విభాగంలో ఎస్‌అండ్ ఎల్‌ఆర్ ఏడీ, ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంట్‌లో డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్టు అధికారి సదరు జాబితాలో ఉన్నారు.

సొంత జిల్లాలో కీలక అధికారులు వీరే...

సొంత జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న కీలక అధికారుల ప్రాథమిక జాబితాను సైతం ఉన్నతాధికారులు రూపొందించారు. ఇందులో ప్రధానంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలో డీఆర్‌డీఏ, ఈజీఎస్ ఏపీడీ, సహకార శాఖలో జిల్లా సహకార అధికారి, ఎంప్లామెంట్ అండ్ ట్రేనింగ్ విభాగంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి, హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ విభాగంలో జిల్లా హార్టికల్చర్ అధికారి, ఇంటర్‌మీడియట్ ఎడ్యుకేషన్ విభాగంలో జిల్లా నోడల్ అధికారి, మెడికల్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ విభాగంలో డీఎం హెచ్‌వో, ఎస్‌సీ కార్పొరేషన్‌లో ఎస్‌సీ కార్పొరేషన్ ఈడీ, జిల్లా సంక్షేమ విభాగంలో డీడబ్ల్యూవోలు ఉన్నట్లు ప్రాథమికంగా జాబితా సిద్ధమైంది.

ఇన్‌చార్జిలపై సైతం దృష్టి..

జిల్లాలో పలు ప్రభుత్వ శాఖలో ఇన్‌చార్జిలుగా, పూర్తి అదనపు బాధ్యతలుగా, అదనపు బాధ్యతలుగా విధులు నిర్వర్తిస్తున్న అధికారులపై సైతం ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భూగర్భ జల శాఖలో అసి స్టెంట్ డైరెక్టర్ ఇన్‌చార్జిగా, పరిశ్రమ శాఖలో జనరల్ మేనేజర్ ఎఫ్ఏసీ (ఫుల్ అడిషనల్ చార్జీ), మైనార్టీ వెల్ఫేర్ విభాగంలో డీఎండబ్ల్యూవో ఎఫ్ఏసీగా, మున్సిపల్ శాఖలో రాయికల్ మున్సిపల్ కమిషనర్ ఎఫ్ఏసీగా, రూరల్ వాటర్ సప్లయి విభాగంలో ఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌చార్జీగా, కాలేజ్ ఎ డ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లోని యూత్ అండ్ స్పోర్ట్ విభాగంలో డీవైఎస్‌వో ఎఫ్ఏసీగా విధులు నిర్వహిస్తున్నట్లుగా గుర్తించారు.

కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు...

రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు అధికారుల బదిలీలు నిర్వహించడానికి ఉన్నతాధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. జూన్‌లోగా పద వీ విరమణ చేయనున్న వారిని బదిలీ జాబితాలోకి తీసుకోవడం లేదు. నవంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరగడంతో అన్ని విభాగాలల్లో అధికారులు భారీ ఎత్తున బదిలీ అయ్యారు. ప్రస్తుత దఫాలో మునుపటి తో పోలీస్తే పెద్దగా బదిలీలు ఉండకపోవచ్చని అభిప్రాయపడుతున్నారు. గతంలో ఎన్నికల విధుల్లో అలసత్వం వహించిన అధికారులపై ఎన్నికల సంగం క్రమ శిక్షణ చర్యలకు సిఫార్సు చేస్తే అలాంటి వారికి మళ్లీ ఎన్నికల విధులు అప్పగించకుండా ఉండేందుకు కసరత్తులు చేస్తున్నారు. చర్యలు పెండింగ్‌లో ఉన్న అధికారులను సైతం ఎన్నికల విధులకు దూరంగా ఉంచడానికి యోచన చేస్తున్నారు. ఎలాంటి చర్యలకు సిఫార్సు చేయకుండా కేవలం బదిలీ చేయాలని సూచించిన వారిని మాత్రం బదిలీల పరిధిలోకి తీసుకోవచ్చన్న అభిప్రాయాలున్నాయి. ఈ ప్రక్రియను నెలాఖరులోగా పూర్తి చేసి ఎన్నికల సంఘానికి నివేదిక ఇవ్వడానికి అధికారులు కసరత్తులు చేస్తున్నారు. అంతర్గత బదిలీలు, డిప్యూటేషన్లపై వచ్చిన వారిని వెనక్కి పంపడానికి సైతం అధికారులు సిద్ధమవుతున్నారు. ఈవ్యవహారం ఉద్యోగ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

దీపాదాస్ మున్షిని కలిసిన జువ్వాడి



దీపాదాస్ మున్షికి పుష్పగుచ్ఛం అందిస్తున్న జువ్వాడి

కోరుట్ల, జనవరి 23 : కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షిని మంగళవారం కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు మర్యాద పూర్వకంగా కలిసారు. హైదరాబాదులోని గాంధీ భవనంలో నర్సింగరావు దీపాదాస్ మున్షిని కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.

ఎమ్మెల్యేను కలిసిన అసిస్టెంట్ డైరెక్టర్

జగిత్యాల టౌన్, జనవరి 23 : జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను మంగళవారం జగిత్యాల మెడికల్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ బాలాజీ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతన కళాశాల భవన నిర్మాణ పనుల వివరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. సూపరింటెండెంట్‌లు హుస్సేన్, నీలాదేవి, నవీన్ కుమార్, ఇమాద్ తదితరులు ఉన్నారు.

కోడ్ వచ్చే లోపు ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల కోడ్ వచ్చేలోపు ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ సర్కారు అమలు చేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలో జాప్యం చేయడం సమంజసం కాదన్నారు. ఆరు గ్యారెంటీలతో పాటు ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలులోకి తేవాలన్నారు. కాంగ్రెస్ సర్కారు అభివృద్ధి, ప్రజా సంక్షేమం పట్టించుకోకుండా కక్ష సాదింపు రాజకీయాలకు పాల్పడుతుందని ఆరోపించారు. ఎన్నికల కోడ్ పేరుతో గ్యారెంటీల అమలును తప్పించుకోవాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు అర్థరహితమన్నారు. మేడిగడ్డ బ్యారేజీలోని 7వ బ్లాక్ లో 20వ పిల్లర్ కుంగడంతో పక్కను ఉన్న 19,21వ పిల్లర్లపై భారం పడిందన్నారు. ఈ మూడు పిల్లర్లను డైమండ్ కటింగ్‌తో తొలగించి తిరిగి నిర్మిస్తే సరిపోతుందని ఈఎన్‌సీ తెలిపిందని స్పష్టం చేశారు. ఇప్పటివరకు బ్యారేజీలపై విజిలెన్స్ కమిటీ ఎదుకు వేయలేదని ప్రశ్నించారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు.

కార్యకర్తలను వేధిస్తే ఉద్యమం తప్పదు

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలను, పార్టీ ప్రజాప్రతినిధులను అధికార కాంగ్రెస్ నేతలు అకారణంగా వేధిస్తే ఉద్యమం తప్పదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై అనవసర బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. మాయమాటలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందన్నారు. కాంగ్రెస్ నేతల అరాచకాలను అడ్డుకోవాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, ఎస్‌పీ సన్ ప్రీత్ సింగ్‌లను కలిసి విన్నవించామన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్, జడ్పీ ఛైర్మన్ దావ వసంత సురేశ్, డీసీఎంఎస్ ఛైర్మన్ ఎలాల శ్రీకాంత్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ మాజీ ఛైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీ వైస్ ఛైర్మన్ హరి చరణ్‌రావు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు గట్టు సతీష్ పాల్గొన్నారు.

అంజన్న క్షేత్రం..భక్తజన సంద్రం

● భక్తులతో కిక్కిరిసిన కొండగట్టు ● సమ్మక్కసారక్క భక్తులతో కిటకిటలాడిన ఆలయం ● ధర్మపురిలో కొనసాగుతున్న వేద పారాయణం





కొండగట్టు అంజన్న ఆలయం ముందు భక్తుల కోలాహలం.. కొండగట్టుపైన భక్తు వాహన శ్రేణి

మల్యాల, జనవరి 23: కొండగట్టు ఆంజన్న క్షేత్రం మంగళవారం భక్త జనసంద్రంగా మారింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసాయి. సోమవారం రాత్రికే కొండపైకి చేరుకున్న భక్తులు వేకువజాము నుంచే స్వామి వారి దర్శనానికి బారులు తీరారు. వచ్చే నెలలో మేడారంలో జరిగే సమ్మక్క సారక్క జాతర నేపథ్యంలో ముందుగా ఆలయాలను దర్శించడం ఆనవాయితీగా వస్తుండడంతో కొండపైకి సమ్మక్క సారక్క భక్తులు తరలివచ్చారు.

స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. దాదాపుగా ముప్పై వేలకు పైగానే భక్తులు అంజన్నను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం బేతాళుడు, శ్రీరాముల వారిని కూడా దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈవో వెంకటేష్, ఏఈవో బుద్ది శ్రీనివాస్, ఎస్సై అశోక్ ఇతర అధికారులు పర్యవేక్షించారు. వందలాది వాహనాలతో ఘాట్‌రోడ్డు, జేఎన్‌టీయూ మార్గం రద్దీగా మారింది. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భక్తుల రద్దీ రోజంతా కొనసాగింది.

● అంజన్న దర్శించుకున్న బాల్కొండ ఎమ్మెల్యే

బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మంగళవారం కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. గత ఎన్నికలకు ముందు తన గెలుపు కోసం స్వామి వారి సన్నిధిలో ముడుపు కట్టగా దాన్ని విప్పి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అధికారులు సత్కరించగా వారి వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు

ధర్మపురిలో కొనసాగుతున్న వేద పారాయణం

ధర్మపురి: ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో సంపూర్ణ కృష్ణ యజుర్వేద క్రమ పారాయణం, సంపూర్ణ రుగ్వేద హవనం, సంపూర్ణ సామవేద పారాయణం కార్యక్రమాలు ఆరవ రోజు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు యధావిధిగా రుగ్వేద హవనం, సామవేద పారాయణం, శ్రీ కృష్ణ యజుర్వేద క్రమ పారాయణం, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పూజల్లో పాల్గొన్నారు. ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ, ముత్యాలశర్మ, బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఇందారపు రామయ్య, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

● ధర్మపురిలో నిర్వహించే వేద పారాయణం, రుగ్వేద హవనం ముగింపు కార్యక్రమాలు బుధవారం ఉంటాయని ఈవో సంకటాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

నరసింహుడి సన్నిధిలో

ఏపీ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ పూజలు

ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని ఏపీ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణిమోహన్ (ఐఏఎస్) మంగళవారం సందర్శించారు. అర్చకులు, సిబ్బంది ఆమెకు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ మంత్రోచ్ఛరణల మధ్య ఆమెను ఘనంగా ఆశీర్వదించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఆమెకు స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు, చిత్రపటం బహూకరించి సత్కరించారు. స్వామి వారి నిత్య కళ్యాణంలో పాల్గొన్నారు.



ఏపీ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణిమోహన్‌కు స్వామి చిత్రపటం ఇస్తున్న ఈవో

రూ.6,750 పలికిన పత్తి ధర

జమ్మికుంట రూరల్, జనవరి 23: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ.6,750 పలికింది. మంగళవారం మార్కెట్ యార్డుకు 84మంది రైతులు 676 క్వింటాళ్ల విడి పత్తి, ఎనిమిది మంది రైతులు 17 క్వింటాళ్ల గోనె సంచుల్లో విక్రయానికి తీసుకువచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం ద్వారా గరిష్ఠ ధర రూ.6,750, కనిష్ఠ ధర రూ.5,800 చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు.

మానకొండూర్ సామిల్‌లో అగ్నిప్రమాదం

మానకొండూర్, జనవరి 23: మానకొండూర్‌లోని ఓం గణేశ్ సామిల్‌లో మంగళవారం తెల్లవారు జామున అగ్నిప్రమాదం జరిగింది. సామిల్‌లో యజమాని నందగిరి శ్రీనివాస్ రాత్రి 11 గంటల వరకు పని పూర్తి చేసి ఇంటికి వెళ్లాడు. తెల్లవారు జామున ఓ వ్యక్తి సమాచారం ఇవ్వడంతో శ్రీనివాస్ వచ్చి చూసే సరికి మంటలు చెలరేగాయి. అగ్నిమాపక శాఖ అధికారికి సమచారం ఇవ్వడంతో సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. మిల్‌లోని కలపకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించి ఉంటారని, దీంతో సూమారు రూ. 3లక్షల విలువ గల కలప కాలిపోయిందని శ్రీనివాస్ తెలిపారు. ఈ విషయంపై పోలీసులు, అగ్నిమాపక అధికారులకు ఫిర్యాదు చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు.

పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలి

కరీంనగర్ టౌన్, జనవరి 23: పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలని పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రాజేంద్రబాబు పేర్కొన్నారు. నగరంలోని గణాంకభవన్‌లో స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా సంఘం రూపొందించిన 2024 నూతన సంవత్సర డైరీని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రాజేంద్రబాబు ఆవిష్కరించగా, క్యాలెండర్‌ను పెన్షనర్స్ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రావు ఆవిష్కరించారు. మంగళవారం జరిగిన ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ఎం.బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించి పలు సమస్యలపై చర్చించి తీర్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఎంప్లాయీస్ హెల్త్‌కార్డులను అన్ని ఆసుపత్రుల్లో ఆమోదించి పెన్షనర్ల ఆరోగ్య సమస్యలు పరిష్కరించాలని, పేరివిజన్ కమిషన్‌ను వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను వెంటనే ఇవ్వాలని, స్పెషల్ టీచర్స్‌గా పనిచేసిన కాలాన్ని సర్వీస్‌లో లెక్కించాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ తీర్మానించారు.

ఈ సమావేశంలో వి.చక్రపాణి, ఇ.నర్సింహారెడ్డి, జగన్‌మోహన్, పద్మారావ్, బి.సత్యనారాయణ, పి.లచ్చయ్య, ఇ.నర్సింహ రెడ్డి, వీరస్వామి, పురుషోత్తంరావు, కె.మహేందర్ రాజు, కె.రాజమల్లు, బి.డేనియర్, కె.పురుషోత్తంరావు, సత్యనారాయణ, దేవదారి తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ఎస్2 నోమ - మల్లాపూర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్- అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
లక్ష్మీనరసింహ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్

నకిలీ 'పోచంపల్లి'!

పోచంపల్లి ఇక్కత్ పేరిట ప్రింటింగ్ చీరలు

భూదాన్‌పోచంపల్లిలో విజిలెన్స్ తనిఖీలు

200 ప్రింటింగ్ చీరలు సీజ్

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

భూదాన్‌పోచంపల్లి, జనవరి 23: పోచంపల్లి ఇక్కత్ పేరిట విక్రయిస్తున్న 200 ప్రింటింగ్ చీరలను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రూ.30వేల విలువైన చీర రూ.1,200, రూ.7 వేల విలువైన చీర రూ.300కే విక్రయిస్తున్నట్లు గుర్తించారు. పోచంపల్లి ఇక్కత్ బ్రాండ్ పేరుతో నకిలీ పట్టు చీరలు అమ్ముతున్నారనే ఫిర్యాదుతో తెలంగాణ ఎన్‌ఫోర్స్‌మెంట్, హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్స్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశం ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు యాదాద్రి జిల్లా భూదాన్‌పోచంపల్లిలోని వస్త్ర దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. సూరత్ తదితర ప్రాంతాల నుంచి ప్రింటింగ్, పవర్‌లూమ్ మిల్లులపై తయారైన వస్త్రాలను చేనేత వస్త్రాలుగా, పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలుగా విక్రయిస్తున్న దుకాణదారులకు నోటీసులు జారీ చేసి వారి నుంచి వస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ - ఏకేఎల్‌బీ హ్యాండ్లూమ్ మార్కెట్‌లోని పలు వస్త్ర దుకాణాలను పట్టణంలోని ప్రధాన రహదారిపై గల మరికొన్ని వస్త్ర దుకాణాలపై దాడులు జరిపి నకిలీ చీరలు, ప్రింటింగ్ చీరలు, మిల్లు వస్త్రాలను సీజ్ చేశారు. పట్టణంలోని 12 దుకాణాల నుంచి సుమారు 200 ప్రింటింగ్ చీరలను స్వాధీనం చేసుకున్నారు. చేనేత రిజర్వేషన్ యాక్ట్‌ను ఉల్లంఘించడంతో పాటు పోచంపల్లి ఇక్కత్ చీరల డిజైన్లను ప్రింటింగ్ చేసిన వస్త్రాలను విక్రయించడం నేరమని వెంకటేశం చెప్పారు. చేనేత రక్షణ చట్టం సెక్షన్-6 కింద వారికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. జియోగ్రాఫికల్ ఇండికేషన్ యాక్ట్-జీఐఏ (పేటెంట్ హక్కులు) కలిగిన పోచంపల్లి చేనేత టైఅండ్‌డై ఇక్కత్ వస్త్రాల డిజైన్లను కొందరు బడా మిల్లు వ్యాపారులు ప్రింటింగ్ చేసి అతి చౌక ధరకు విక్రయిస్తూ తమకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ఇటీవల భూదాన్‌పోచంపల్లి సందర్శించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు చేనేత కార్మికులు విన్నవించుకున్నారు. ఇదే సమస్యపై 'పేటెంట్‌కు పోటు.. చేనేతకు చేటు' శీర్షికన ఈ నెల 15న 'ఆంధ్రజ్యోతి'లో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. నకిలీ చీరల విక్రయాలను నియంత్రించాలని తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెంకటేశం చెప్పారు.



వస్త్ర దుకాణాల్లో తనిఖీ నిర్వహిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వెంకటేశం

అవిశ్వాసానికి మద్దతుగా చేతులెత్తారు

భువనగిరి, నేరేడుచర్ల మునిసిపాలిటీల్లో నెగ్గిన తీర్మానాలు

- అవినీతి ఆరోపణలు చేస్తూ ప్రవేశపెట్టిన కౌన్సిలర్లు
- కొత్తగూడెంలో అవిశ్వాసానికి కలెక్టర్‌కు వినతి పత్రం
- మీర్‌పేటలోనూ తీర్మానం ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధం

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మునిసిపాలిటీలో అవిశ్వాసానికి మద్దతుగా చేతులెత్తిన కౌన్సిలర్లు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మునిసిపల్ రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. భువనగిరి జిల్లా భువనగిరి, సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మునిసిపాలిటీల్లో మంగళవారం పెట్టిన అవిశ్వాస తీర్మానాలు నెగ్గాయి. భువనగిరి మునిసిపాలిటీలో మొత్తం 35 మంది కౌన్సిలర్లు ఉండగా, స్థానిక ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉన్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 15, కాంగ్రెస్‌కు 11, బీజేపీకి 7, ఇతరులు ఇద్దరు గెలిచారు. ప్రస్తుతం బీఆర్ఎస్ తరఫున 20, కాంగ్రెస్ నుంచి 9, బీజేపీ నుంచి ఆరుగురు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అవిశ్వాస తీర్మానానికి వీరిలో 31 మంది హాజరయ్యారు. తీర్మానాన్ని బలపరుస్తూ అంతా (బీఆర్ఎస్ 16, కాంగ్రెస్ 9, బీజేపీ 6) చేతులెత్తారు. దీంతో అవిశ్వాస తీర్మానం నెగ్గిందని ప్రిసైడింగ్ అధికారి ప్రకటించారు. సమావేశానికి చైర్మన్, వైస్‌చైర్మన్‌తోపాటు వారికి మద్దతుదారులైన ఇద్దరు బీఆర్ఎస్ కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. వ్యక్తిగత కారణాల పేరిట తీర్మానానికి ముందే చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య తమ పదవులకు రాజీనామా చేశారు. అలాగే, సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మునిసిపల్ చైర్మన్ జయబాబుపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఇక్కడ మొత్తం 15 వార్డులు ఉండగా.. 2020లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఏడుగురు, కాంగ్రెస్ నుంచి ఏడుగురు, సీపీఎం నుంచి ఒకరు గెలుపొందారు. తాజా రాజకీయ పరిణామాల్లో బీఆర్ఎస్ నుంచి ముగ్గురు, కాంగ్రెస్ నుంచి 10 మంది, సీపీఎం నుంచి ఒకరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇద్దరు ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. మంగళవారం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి హాజరైన 13 మందీ చేతులెత్తి మద్దతు తెలిపారు. దీంతో చైర్మన్ జయబాబుపై అవిశ్వాసం నెగ్గినట్లు ప్రిసైడింగ్ అధికారి, హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి ప్రకటించారు. ఎన్నికల సంఘం నుంచి అనుమతి వచ్చిన అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందని తెలిపారు. భువనగిరి, నేరేడుచర్ల మునిసిపాలిటీల్లో చైర్మన్లు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపిస్తూ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించడం గమనార్హం. ఇక, కొత్తగూడెం మునిసిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మిని తొలగించేందుకు అవిశ్వాస తీర్మానానికి అవకాశం కల్పించాలని కోరుతూ 22 మంది కౌన్సిలర్లు మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ డా. ప్రియాంక అలాకు వినతి పత్రం అందజేశారు. అలాగే, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేటలోనూ అవిశ్వాసానికి రంగం సిద్ధమవుతోంది. 2020లో జరిగిన ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ నుంచి ముగ్గురు సభ్యులే గెలిచారు. వారిలో ఒకరు బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ తరఫున 19 మంది, బీజేపీ తరఫున 16 మంది గెలిచారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముగ్గురు బీఆర్ఎస్, ఒక ఇండిపెండెంట్, మరో బీజేపీ సభ్యుడు కాంగ్రెస్‌లో చేరారు. దాంతో, ఆ పార్టీ బలం ఏడుకు చేరింది. బీజేపీకి ప్రస్తుతం 14 మంది సభ్యులు ఉన్నారు. తాజాగా, కాంగ్రెస్, బీజేపీ సభ్యులు ప్రతిపాదిస్తున్న అవిశ్వాస తీర్మానానికి బీఆర్ఎస్‌లోని మెజారిటీ సభ్యులు కూడా అంతర్గతంగా మద్దతు తెలుపుతున్నట్లు సమాచారం. అవిశ్వాసం నెగ్గితే బీజేపీకి మేయర్, కాంగ్రెస్‌కు డిప్యూటీ మేయర్ పదవి ఇవ్వాలని ఒప్పందం సైతం చేసుకున్నట్లు తెలిసింది.

యువకుడి చేతిలో పేలిన బాణసంచా

నేరేడుచర్లలో అవిశ్వాస తీర్మానం నెగ్గిన తర్వాత బయట కొందరు యువకులు బాణసంచా కాల్చారు. నేరేడుచర్లలోని రాజీవ్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్త అరిగెల రవి బాణసంచా కాల్చుతుండడంతో పొరపాటున అది చేతిలో పేలడంతో కుడిచేతి వేళ్లు తెగిపోయాయి. ప్రాథమిక చికిత్స అనంతరం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి, అక్కడి నుంచి హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు.

అవిశ్వాసాలకు వ్యతిరేకంగా అప్పీళ్లు

- హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించిన మునిసిపల్ చైర్‌పర్సన్‌లు
- ప్రభుత్వానికి నోటీసులు జారీ



హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): తమపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాలను అడ్డుకోవాలని కోరుతూ పలు మునిసిపాల్టీల చైర్‌పర్సన్‌లు, నగరాల మేయర్‌లు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. ఇప్పటికే సింగిల్ జడ్జి వీరి పిటిషన్‌లను కొట్టేయడంతో ఆ తీర్పుపై డివిజన్ బెంచ్‌లో అప్పీళ్లు దాఖలు చేశారు. చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్‌ల ధర్మాసనం ఈ పిటిషన్‌లను మంగళవారం విచారణకు స్వీకరిస్తూ ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. తమపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాన ప్రక్రియను అడ్డుకోవాలని కోరుతూ సదాశివపేట మునిసిపల్ చైర్‌పర్సన్ పి. జయమ్మ, జనగాం మునిసిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, ఆంథోల్‌జోగిపేట మునిసిపల్ చైర్‌పర్సన్ గూడెం మల్లయ్య, ఆలేరు మునిసిపల్ చైర్‌పర్సన్ వి. శంకరయ్య, జవహర్‌నగర్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ మేకల కావ్య హైకోర్టులో అప్పీళ్లు దాఖలు చేశారు. పిటిషనర్‌ల తరఫున సీనియర్ న్యాయవాది కె. వివేక్ రెడ్డి వాదనలు వినిపిస్తూ తెలంగాణ మునిసిపాల్టీస్ యాక్ట్ - 2019 సెక్షన్ 37లో అవిశ్వాస తీర్మానాన్ని ఎలా ఆమోదించాలన్న విధానాన్ని పేర్కొనలేదని తెలిపారు. అవిశ్వాస తీర్మాన ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన తదుపరి చర్యల ప్రస్తావన లేదని తెలిపారు. అవిశ్వాస తీర్మాన ప్రక్రియకు సంబంధించిన స్పష్టమైన రూల్స్ ఆమోదం పొందే వరకు అప్పీలుదారులపై అవిశ్వాస తీర్మానం పెట్టడం చెల్లదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మునిసిపాల్టీస్ యాక్ట్ - 1965లోని సెక్షన్ 46కు విరుద్ధంగా కొత్త మునిసిపాల్టీ చట్టంలోని సెక్షన్ 37 ఉందని వివరించారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం వివరణ ఇవ్వాలని పేర్కొంటూ మునిసిపల్‌శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, డైరెక్టర్ కం కమిషనర్, మునిసిపాల్టీలు ఉన్న ఆయా జిల్లాల కలెక్టర్‌లకు నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది.

ఈ నెలాఖరులోనే

'అసెంబ్లీ సమీక్షలు'

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం

గులాబి బాసును కలిసిన కేటీఆర్, హరీశ్

పార్లమెంట్ స్థానాల సమీక్షపై నివేదిక అందజేత

హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షను ఈ నెలాఖరులోనే నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఈ మేరకు కేటీఆర్, హరీశ్‌రావుకు నిర్దేశించారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా బీఆర్ఎస్ సమీక్షలు సోమవారంతో ముగిశాయి. ఈ సమీక్షల్లో పలువురు నేతలు, కార్యకర్తల నుంచి వచ్చిన సలహాలు, సూచనలతో కూడిన నివేదికను ఇద్దరు నేతలు కేసీఆర్‌కు అందించారు. మంగళవారం వారిద్దరూ ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌కు వెళ్లి కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ స్థానాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షలపై చర్చ జరిగింది. ఈ సమీక్షలను ఫిబ్రవరి మొదటి వారంలో నిర్వహించాలని అనుకున్నా దాన్ని ఇంకొంత ముందుకు జరపాలని నిర్ణయించారు. ఈ నెలాఖరు నుంచే వాటిని ప్రారంభించాలని దానికి తగిన కార్యాచరణ రూపొందించుకోవాలని కేసీఆర్ సూచించారు. ఈ సమీక్షలు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లోనే జరపాలని అనుకున్నారు. కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు పార్టీ సీనియర్ నేతలు హాజరవుతారు.

గొర్రెల స్కాం నిందితుడికి

హైకోర్టులో ఎదురుదెబ్బ

- క్వాష్ పిటిషన్ డిస్మిస్

హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): గొర్రెల పెంపకం స్కాంలో నిందితునిగా ఉన్న మేడ్చల్ జిల్లా పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ముంత ఆదిత్య కేశవ సాయికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. గొర్రెల పెంపకం పథకంలో అవినీతికి పాల్పడ్డారని, అక్రమంగా తప్పుడు ఖాతాల్లోకి నిధులను మళ్లించారంటూ గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయడానికి మంగళవారం హైకోర్టు నిరాకరించింది. ఈ కేసుతో తనకు ఎటువంటి సంబంధం లేదని, గొర్రెల ఫిట్‌నెస్ పరిశీలన, సర్టిఫికెట్‌ల జారీ వంటి తనకు కేటాయించిన విధులను మాత్రమే తాను నిర్వహించానని ఆయన తెలిపారు. నిధులకు సంబంధించిన ఏ బాధ్యతలు తనకు లేవని, అందువల్ల కేసును కొట్టివేయాలని కోరుతూ ఏ-4గా ఉన్న ఆయన హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ మాధవీదేవి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ గత ఏడాది ఆగస్టులో లావాదేవీలు జరిగితే అదే ఏడాది డిసెంబరులో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత కేసు పెట్టారని పేర్కొన్నారు. ఈ కేసులో ఏ-1పై కఠిన చర్యలు తీసుకోవద్దని ఇదే హైకోర్టు ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో తనకు సైతం అవే ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఏసీబీ తరఫున న్యాయవాది విద్యాసాగర్ రావు వాదనలు వినిపిస్తూ.. గొర్రెల ట్యాగింగ్, లోడింగ్, ఫొటోగ్రఫీ, పోర్టల్‌లో వివరాల నమోదు వంటి విధులకు పిటిషనర్ బాధ్యుడని తెలిపారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. సోమవారం సాయంత్రమే ఈ కేసును ఏసీబీకి అప్పగించినట్లు ప్రభుత్వం పేర్కొందని, ఈ దశలో జోక్యం చేసుకోవడం భావ్యం కాదని పేర్కొంటూ క్వాష్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించింది.

కాంగ్రెస్‌లో పోటాపోటీ!

లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక కసరత్తు ముమ్మరం.. నెలాఖరులో పీఈసీ భేటీ.. 2, 3 పేర్లు కేంద్రానికి

- ఖమ్మం నుంచి అయితే సోనియా.. లేకుంటే నువ్వా.. నేనా?
- రేసులో రేణుకా చౌదరి, పొంగులేటి సోదరుడు, ఇతరులూ
- నల్లగొండ, భువనగిరిల్లో ముగ్గురు నేతల ప్రయత్నాలు
- మల్కాజిగిరి సీటుపై కుసుమ్, మైనంపల్లి, ఇతరులూ ఆశ
- నిజామాబాద్‌లో దిల్ రాజు?
- వరంగల్‌లో అద్దంకి దయాకర్?

హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 నియోజకవర్గాల్లో కనీసం 12 సీట్లు గెలుచుకోవాలన్న లక్ష్యంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. ఆ దిశగా దీటైన అభ్యర్థుల ఎంపికపై కసరత్తును ముమ్మరం చేసింది. సామాజిక సమీకరణలు, గెలుపు అవకాశాలు, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను పరిగణనలోకి తీసుకుని పార్టీ ముఖ్య నాయకులు ప్రాథమికంగా ఒక అవగాహనకు వచ్చినట్లు తెలుస్తోంది. నెలాఖరులో జరిగే ప్రదేశ్ ఎన్నికల కమిటీ(పీఈసీ) సమావేశంలో చర్చించి.. నియోజకవర్గానికి ఇద్దరు లేదా ముగ్గురు చొప్పున పేర్లను కేంద్ర ఎన్నికల కమిటీకి పంపనున్నట్లు చెబుతున్నారు. వీటిలో ఖమ్మం స్థానానికి పోటీ తీవ్రంగా ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పోటీ చేయాలంటూ ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీని కోరుతూ టీపీసీసీ ఇప్పటికే తీర్మానాన్ని ఆమోదించి పంపిన సంగతి తెలిసిందే. ఆరోగ్య పరిస్థితుల రీత్యా ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలా.. వద్దా అన్న సందిగ్ధంలో సోనియా ఉన్నట్లు చెబుతున్నారు. పోటీకి ఆమె అంగీకరిస్తే ఖమ్మం నుంచే పోటీ చేయించాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే ఒక స్పష్టతకు వచ్చింది. ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉండాలని ఆమె నిర్ణయించుకుంటే ఇక్కడ అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఖమ్మం టికెట్ తనకే దక్కుతుందన్న ధీమాతో కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి ఉన్నారు. మరోవైపు, తన సోదరుడు ప్రసాద్‌రెడ్డికి ఖమ్మం టికెట్ ఇప్పించుకునేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాకు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ వ్యాపారవేత్త వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ దక్కని మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వర్‌రావు, పాలేరు నియోజకవర్గ నేత రాయల నాగేశ్వర్‌రావు తదితరులూ తమవంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇక, అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట టికెట్ దక్కని పటేల్ రమేశ్ రెడ్డికి లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ టికెట్ హామీ ఇచ్చారు. ఇక్కడి నుంచి పోటీకి తాను సిద్ధమని మాజీ మంత్రి జానారెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఆయనకు నల్లగొండ టికెట్ ఇస్తే.. రమేశ్ రెడ్డిని భువనగిరి నుంచి పోటీ చేయించే అవకాశం ఉన్న ట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కానీ, భువనగిరి టికెట్‌పైనే ఆశలు పెట్టుకుని టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్ రెడ్డి కొద్ది నెలలుగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నల్లగొండ, భువనగిరి సీట్లు ఎట్లా సర్దుబాటు చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. మల్కాజిగిరి నుంచి టీపీసీసీ మాజీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కుసుమ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పేర్లు పరిశీలనలో ఉన్నాయి. వీరిద్దరూ కాకుండా అనూహ్యంగా కొత్త పేర్లు కూడా తెరపైకి వచ్చే అవకాశం ఉంది. దావోస్ పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి వెళ్లే ముందు సదరు నేతలు ఆయన్ను కలిసి మల్కాజిగిరి సీటును తమకు కేటాయించాలంటూ కోరారు. ఆ నియోజకవర్గం ఇన్‌చార్జిగా ఉన్న తుమ్మల నాగేశ్వర్‌రావునూ వారు కలిసి అభ్యర్థించారు. హైదరాబాద్ నుంచి టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అజారుద్దీన్, పార్టీ నేత ఫిరోజ్ ఖాన్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. మహబూబ్‌నగర్ నుంచి ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి, ప్రముఖ ఫార్మా కంపెనీ అధినేత ఒకరి పేరు ప్రధానంగా పరిశీలనలో ఉంది. నిజామాబాద్ నుంచి ప్రముఖ సినీ నిర్మాత దిల్‌రాజు పేరు ప్రధానంగా పరిశీలిస్తున్నారు. జహీరాబాద్ నుంచి సురేశ్ షెట్కార్, మహబూబాబాద్ నుంచి కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. మహబూబాబాద్ సీటును లంబాడాలకు కేటాయిస్తున్న నేపథ్యంలో ఆదిలాబాద్ సీటును ఆదివాసీ నేతకు కేటాయించే అవకాశం ఉంది. ఇక, ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాలకు సంబంధించి నాగర్‌కర్నూల్ నుంచి ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, వరంగల్ నుంచి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, పెద్దపల్లి నుంచి గడ్డం వివేక్ కుమారుడు వంశీ పేర్లు ప్రధానంగా పరిశీలిస్తున్నారు.

రేపు బూత్ లెవల్ ఏజెంట్లతో ఖర్గే సమావేశం

లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న కాంగ్రెస్.. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించిన బూత్ లెవల్ ఏజెంట్లతో గురువారం ఎల్బీ స్టేడియంలో సమావేశం నిర్వహిస్తోంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సమావేశం జరగనుంది. దీనికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరు కానున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, పార్టీ ముఖ్య నేతలూ పాల్గొననున్న ఈ భేటీలో లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై బూత్ లెవల్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేయనున్నారు. సమావేశానికి తరలి రావాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం వారికి పిలుపునిచ్చారు.

తెలంగాణలోనే రిచెస్ట్.. రంగారెడ్డి జిల్లా

2,3 స్థానాల్లో హైదరాబాద్, సంగారెడ్డి

తలసరి ఆదాయం ఆధారంగా గుర్తింపు

తెలంగాణ ఎకానమీ -2023 నివేదిక

హైదరాబాద్, జనవరి 23 : రాష్ట్రంలోనే అత్యంత ధనిక జిల్లాగా రంగారెడ్డి జిల్లా నిలిచింది. తెలంగాణ ఎకానమీ-2023 పేరిట రాష్ట్ర ప్రణాళికా విభాగం ఓ నివేదిక విడుదల చేసింది. ఇందులో తలసరి ఆదాయం ప్రకారం రాష్ట్రంలోనే అత్యంత ధనిక జిల్లాల జాబితాను పేర్కొంది. అత్యధిక తలసరి ఆదాయం కలిగిన జిల్లాల జాబితాలో రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాలు వరుసగా తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, నల్లగొండ, మహబూబ్‌నగర్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలు వరుసగా ఆ తర్వాతి స్థానాలు దక్కించుకున్నాయి.

తెలంగాణ ఎకానమీ-2023 ప్రకారం రంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం రూ.8,15,996. రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ జిల్లా తలసరి ఆదాయం రూ. 4,03,214. మూడో స్థానంలో నిలిచిన సంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం రూ. 3,08,166గా ఉంది. ఈ గణాంకాల ప్రకారం హైదరాబాద్ వాసుల కంటే రంగారెడ్డి జిల్లా వాసులే ఎక్కువ ఆదాయం ఆర్జిస్తున్నారు. ఐటీ హబ్ కారణంగానే రంగారెడ్డి రిచెస్ట్ జిల్లాగా మారిందని నిపుణులు చెబుతున్నారు. స్థూల జిల్లా దేశీయోత్పత్తి (జీడీడీపి) పరంగా కూడా తెలంగాణలోని జిల్లాల జాబితాలో హైదరాబాద్ రెండో స్థానంలో ఉంది. జిల్లా తలసరి ఆదాయం ఆ ప్రాంతంలోని వ్యక్తుల సంవత్సర నగటు ఆదాయాన్ని తెలియజేస్తోంది. ఇక, తలసరి ఆదాయం ఆధారంగా దేశంలో టాప్-10 ధనిక రాష్ట్రాల జాబితాలో తెలంగాణ మూడో స్థానంలో ఉంది. ఈ జాబితాలో సిక్కిం మొదటి స్థానంలో ఉండగా.. గోవా రాష్ట్రం రెండో స్థానంలో ఉంది.

రోడ్డు మరమ్మతులను పరిశీలించిన ఎమ్మెల్సీ



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

రాయికల్, జనవరి 23: మండలంలోని వీరాపూర్ నుంచి రామాజీపేట వరకు చేపడతున్న రోడ్డు మరమ్మతులను ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. గతంలో వరదలకు పాడయిన రహదారులకు మరమ్మతులను ప్రారంభించాలని అధికారులకు తెలుపడంతో పనులు ప్రారంభమయ్యాయి. నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రామాజీపేటలో పర్యటించారు. గత ఆరు నెలల నుంచి బోరు నీరు గ్రామ పంచాయతీ ఇవ్వడం లేదని జీవన్ రెడ్డి దృష్టికి తీసుకురాగా అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గంగపుత్ర సంఘ భవనంలో బోరు వేయించాలని గ్రామస్థులు కోరారు.

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ప్రధానోపాధ్యాయుడి ఎంపిక

రాయికల్, జనవరి 23: మండలంలోని రామారావుపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కడకుంట్ల అభయ్‌రాజ్ రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనట్లు జిల్లా సైన్స్ అధికారి బాజోజి శ్రీనివాస్ తెలిపారు. జగిత్యాలలో ఈ నెల 19 నుంచి 21 వరకు జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో అభయ్‌రాజ్ ఉపాధ్యాయ ప్రదర్శన విభాగంలో ఖర్చు లేని, తక్కువ ఖర్చుతో రూపొందించిన సూపర్ సైన్స్ కిట్ బోధనోపకరణాలు ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా అభయ్ రాజ్‌ను డీఈవో డాక్టర్ బి.జగన్మోహన్ రెడ్డి, ఎంఈవో ములస్తం గంగాధర్, మండల నోడల్ అధికారి శ్రీపతి రాఘవులు, ఉపాధ్యాయులు కాపు శ్రీనివాస్, యాళ్ళ అమర్‌నాథ్ రెడ్డి, బోయినపల్లి ఆనందరావు, పొన్నం రమేష్, రాపర్తి నర్సయ్య, తాటిపాముల రమేష్ తదితరులు అభినందించారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి

మెట్‌పల్లి మున్సిఫ్ కోర్టు మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్

మెట్‌పల్లి, జనవరి, 23: నిత్యం ప్రాక్టీసులో బిజీ గడిపే న్యాయవాదులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మెట్‌పల్లి మున్సిఫ్ కోర్టు మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ వాదులకు క్రికెట్, షటిల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఆటలపై మక్కువ ఉన్న న్యాయవాదులు క్రీడల్లో నైపుణ్యం చూపుతూ జాతీయ స్థాయి స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ప్రధాన కార్యదర్శి తెడ్డు ఆనంద్, ఉపాధ్యక్షుడు ఓజ్జల శ్రీని వాస్, పీపీ మాధవి, న్యాయవాదులు వడ్డేపపల్లి శ్రీనివాస్, వెంకటనర్స య్య, గంగరాజం, శంకర్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం

కోరుట్ల: కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని ఎస్ఐ కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కటకం సంపయ్య కల్యాణ భవనంలో కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌కు సంబంధించిన లోగోను నిర్వాహకులు, క్రీడాకారులతో కలిసి ఎస్ఐ కిరణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కిరణ్ మాట్లాడారు. స్నేహ భావం పెంపొందించుకోవడానికి క్రీడలు దోహదపడుతాయన్నారు. క్రీడ స్ఫూర్తి చాటుకావాలని, గెలుపు ఓటములు సహజంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేరళ ఇంగ్లీష్ మీడి యం కరస్పాండెంట్ బారీలతో పాటు నిర్వహకులు పాల్గొన్నారు.

కథలాపూర్ : మండల కేంద్రంలో మంగళవారం కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీని ఎస్సై పబ్బ కిరణ్‌కుమార్ ప్రారంభించారు. మొదట మెట్‌పల్లి-కథలాపూర్ జట్లు తలపడ్డాయి. ఈ టోర్నీలో 18 టీంలు పోటీ పడనున్నాయని మొదటి బహుమతి రూ. 20 వేలు, ద్వితీయ బహుమతి రూ. 10 వేలు అందించనున్నామని క్లబ్ అధ్యక్షుడు గోవర్దన్ తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ నాగం భూమయ్య, ఏఎంసీ చైర్మన్ గుండారపు సౌజన్య గంగాధర్, సర్పంచ్ కంటె నీరజసత్యనారాయణ, ఎంపీటీసీ గసికంటి లతవేణు, ఏఎంసీ మాజీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కథలాపూర్, జనవరి 23: ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో యువత అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పబ్బ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రతకు సంబంధించి అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఓటీపీలకు స్పందించవద్దని సూచించారు. బ్యాంకులు, ఏటీఎంకు సంబంధించి రహస్య కోడ్ నంబర్లు ఎవరికీ చెప్పవద్దన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. సత్ప్రవర్తనతో చదివితే ఉజ్జ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గౌసుర్ రహమాన్, సిబ్బంది ఉన్నారు.

గ్రామస్థుల సహకారంతోనే సమగ్ర అభివృద్ధి

జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య - రాజేష్

కోరుట్ల రూరల్, జనవరి 23: గ్రామస్థుల సహకారంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని జడ్పీటీసీ లావణ్య, మాదాపూర్ సర్పంచ్ రాజేష్ అన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలక వర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులతో గ్రామ సభను ఎంపీడీవో శ్రీనివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న సమస్యలపై చర్చించి చేయవలసిన పనుల ప్రణాళికను రూపొందించారు. జడ్పీటీసీ లావణ్య మాట్లాడారు. రాష్ట్ర అన్ని వర్గాల అభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో సాధ్యం అయ్యాయన్నారు. ఎంపీవో నీరజ పాల్గొన్నారు.

ధర్మపురి సీఐగా రాంనర్సింహారెడ్డి బాధ్యతలు

ధర్మపురి, జనవరి 23: ధర్మపురి సీఐగా రాంనర్సింహారెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సీఐగా పని చేసిన రమణమూర్తి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో భూపాలపల్లి నుంచి బదిలీపై వచ్చిన సీఐ రాంనర్సింహారెడ్డి ఇక్కడ విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ధర్మపురి, బుగ్గారం ఎస్ఐలు దత్తాత్రి, సందీప్ ఆయనకు పుష్పగుచ్ఛం అందించి మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు.

అనంతరం సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. సర్కిల్ పరిధిలో గల అన్ని మండలాల్లో నేరాలు జరుగకుండా సంబంధిత పోలీస్ స్టేషన్‌లకు సంబంధించిన ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, ప్రజల సహకారం తీసుకుంటా నని ఆయన తెలిపారు.

సాయిబాబా మహా కుంభాభిషేక మహోత్సవం

రాయికల్, జనవరి 23: మండలంలోని ఇటిక్యాల గ్రామంలో సాయప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం షిర్డీ సాయిబాబా మహా కుంభాభిషేక మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, పుణ్య హవచనం, ధ్వజారోహణ, గురు చరిత్ర పారాయణం కార్యక్రమాలను చెన్నమనేని నివేదిత కృష్ణారావు చేతులమీదుగా పండితులు శివ శంకర శర్మ, చకిలి బ్రహ్మశ్రీ, అంగష్ట్య శాస్త్రి, బ్రహ్మశ్రీ వశిష్ఠ నారాయణ శాస్త్రిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నమనేని హిమవంత రావు, భరత్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, చిన్న లింబాద్రి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

మల్యాల, జనవరి 23: మల్యాల మండల కేంద్రానికి చెందిన మం డల రైతుబంధు సమితి అధ్యక్షుడు అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి తండ్రి మాజీ ఉపసర్పంచ్ అల్లూరి నర్సింహారెడ్డి మంగళవారం మృతి చెందగా మృ తుని కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామ ర్శించారు. మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్ ముత్యాల రాంలింగారెడ్డి తదితరులు ఉన్నారు.

సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

నేతాజీ జయంతి వేడుకల్లో నాయకులు



ధర్మపురి పట్టణంలో నివాళులు అర్పిస్తున్న బీజేపీ నేతలు

ధర్మపురి, జనవరి 23: ధర్మపురి పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి పలువురు నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ వలసవాదాన్ని ప్రతిఘటించడంలో ధైర్యంగా పోరాటం చేయడంలో ఆయన చేసిన కృషి అద్భుతమని అన్నారు. స్వాతంత్ర సమరంలో పోరాట ప్రతిమ గుర్తుగా ఆయన దేశానికి చేసిన కృషి కోసం 2021 నుండి ప్రతి సంవత్సరం జనవరి 23న అంతర్జాతీయ స్థాయిలో (పరాక్రమ దివస్) జరపాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బెజ్జారపు లవణ్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, అసెంబ్లీ కో కన్వీనర్ బండారి లక్ష్మణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుమన్‌దాస్ సత్యనారాయణ, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, మూర్తి, స్తంభంకాడి శ్యాంసుందర్ పాల్గొన్నారు.

కోరుట్ల: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను మంగళవారం పట్టణంలో నేతాజీ క్లబ్, ఏబీవీపీ, బీజేవైఎం కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని నంది చౌరస్తాలో ఉన్న నేతాజీ విగ్రహానికి నేతాజీ క్లబ్, ఏబీవీపీ, బీజేవైఎం నాయకులు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, గంధం గంగాధర్, జిందం లక్ష్మినారాయణ, మోర్తాడ్ లక్ష్మినారాయణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అనిల్, నేతాజీ క్లబ్ సభ్యులు మధు బీజేవైఎం నాయకులు సాయికుమార్, సాయికుమార్, మనోజ్, ఏబీవీపీ నాయకులు మాసం వినయ్, విఘ్నేష్ గుడ్ల సూరజ్ పాల్గొన్నారు.

కథలాపూర్ : మండలంలోని సిరికొండలో మంగళవారం సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గాంధారి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దూలూరు శ్రీధర్, తిరుపతి, అశోక్, మధు, భూమయ్య ఉన్నారు.

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంతో పాటు తిమ్మాపూర్, వర్షకొండ, వేములకుర్తితో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం సుభాష్ చంద్ర బోస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలు వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. యువజన సంఘాల సమితి డివిజన్ అధ్యక్షులు కొడిమ్యాల దీపక్‌రాజ్, నాయకులు కిషోర్, సాగర్, వెంకటేష్, భూమేశ్వర్ పాల్గొన్నారు.

కొడిమ్యాల : మండలంలోని సంద్రల్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నేతాజీ సుభాస్ చంద్రబోస్ జయంతి వేడుకలను పాఠశాల ప్రధానోద్యాయుడు ఏనుగు ఆదిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సుభాష్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యా యురాలు స్వర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్యాల: నేతాజీ సుభాస్ చంద్రబోస్ జయంతి వేడుకలను మండలంలోని ముత్యంపేటలో ఘనంగా నిర్వహించారు. నేతాజీ విగ్రహం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం 20 మంది యువకులు రక్తదానం చేశారు. యువజన సంఘం సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

రాయికల్: పట్టణంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేతాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, మహేష్ గౌడ్, మహేందర్, కో ఆప్షన్ మెంబర్ మహేందర్ బాబు, సోహైల్, పట్టణ యూత్ అధ్యక్షుడు రామ్మూర్తి పాల్గొన్నారు. అల్లీపూర్ గ్రామంలో నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్పంచ్ గంగారెడ్డి, ఎంపీటీసీ రాజలింగం, అంగడి భువనేశ్వర్, అధ్యక్షుడు పోతు శ్రీను పాల్గొన్నారు.

మెట్‌పల్లి: పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో నేతాజీ చిత్రపటానికి పూల మాల వేసి ప్రిన్సిపాల్ కోలు రవి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాయపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్ : సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మండలంలోని వెల్లుల్ల గ్రామంలో ఆయన విగ్రహానికి మెట్‌పల్లి ప్రాథమిక సహాయక మాజీ చైర్మన్, రైతు నాయకుడు మారు మురళి పూల మాల వేసి నివాళులర్పించారు. పురోహితుడు కిషన్‌శర్మ, గొపిడి అంజయ్య, బడాల జగదీశ్వర్‌రెడ్డి, రాజ్‌కుమార్, సంజీవ్, రాజశేఖర్, అదిరెడ్డి, ఉదయ్, వివేక్, మహిందర్, లక్ష్మణ్, ఇంద్ర, అరవింద్ పాల్గొన్నారు.



అల్లీపూర్‌లో జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు



కోరుట్లలో నేతాజీకి నివాళులు అర్పిస్తున్న నేతాజీ క్లబ్ సభ్యులు



మెట్‌పల్లిలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు

ప్రాణాలైనా అర్పిస్తాం..భూములను వదులుకోం

భూ సర్వే నిలిపివేయాలని రిలే దీక్ష చేపట్టిన రైతులు



సర్వే నిలిపివేయాలని రిలే దీక్ష చేస్తున్న రైతులు

మెట్‌పల్లి రూరల్, జనవరి, 23 : ప్రాణాలు అర్పించేందుకైనా సిద్ధంగా ఉన్నాం కానీ బైపాస్ రోడ్డు నిర్మాణానికి తమ విలువైన భూములను ఇచ్చేది లేదంటూ రైతులు మంగళవారం రిలే దీక్షలకు పూనుకున్నారు. మెట్‌పల్లి మండలంలోని బండలింగాపూర్, వెల్లుల్ల, మేడిపల్లి గ్రామాలకు చెందిన రైతులు భూ సర్వేను నిలిపి వేయాలని అడ్డుకొని వ్యవసాయ భూముల వద్ద రిలే నిరాహార దీక్షను రైతులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైపాస్ రోడ్డులో విలు వైన సాగు భూములు కోల్పోయి తీవ్రంగా నష్టపోతామన్నారు. ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూములను తీసుకుంటే జీవనోపాధి కోల్పోయి ఎలా బతకాలని అధికారులను ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం తమ గ్రామాల్లో వ్యవసాయ భూములు ధరలో మార్కెట్లో ఎక్కువగా ఉన్నాయని, ప్రభుత్వం ఇచ్చే పరిహారంతో ఎక్కడ కూడ భూములు దొరకవన్నారు. కాబట్టి బైపాస్ రోడ్డు నిర్మాణం ఆకృతిని మార్చేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కేంద్ర దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే చాల సార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు కోరినా భూ సర్వేను నిలపక పోవడంతో రిలే నిరహార దీక్షను చేపట్టినట్లు రైతులు తెలిపారు. రిలే నిరహార దీక్షలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సాగు నీరు అందించేలా చర్యలు

సారంగాపూర్, జనవరి, 23 : మండలంలోని బట్టపెల్లి, పోతారం గ్రామాల పంట పొలాలకు పోల్సాని కుంటను నింపి కాలువలో పూడికతీత పనులు చేపట్టి పంటలకు నీరందించాలని రైతులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసి కోరారు. వెంటనే జీవన్‌రెడ్డి రెండు రోజుల క్రితం పోల్సాని కుంటను పరిశీలించారు. నీరందించేల చర్యలు చేపట్టాలని ఎస్సారెస్పీ అధికారులను ఆదేశించారు.. దీంతో అధికారులు మంగళవారం కుంటను పరిశీలించి పూర్తిస్థాయిలో నింపి పంటలకు నీరందిస్తమని రైతులతో చెప్పారు. కాలువలో పేరుకు పోయిన పూడికను జీసీబీ సాయంతో తొలగించారు.

చదువులో నిర్లక్ష్యం చేయొద్దు

జగిత్యాలరూరల్, జనవరి 23 : చదువులో నిర్లక్ష్యం వహిస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని సీడీపీవో వీరలక్ష్మీ అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ గ్రామపంచాయితీ ఆవరణలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటిపడావో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. సీడీపీవో మాట్లాడుతూ ఆర్థికస్వేచ్ఛ, ఉపాధి పట్ల బాలిఆకలు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. సర్పంచ్ మహేశ్వర్‌రావు, వార్డుమెంబర్లు పాల్గొన్నారు.

జాతీయస్థాయి బాస్కెట్ పోటీలకు ఎంపిక

జగిత్యాలరూరల్, జనవరి 23 : ఇటీవల మహబూబ్‌నగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ఐ అండర్ -19 పోటీలలో కండ్లపల్లి మోడల్ స్కూల్‌కి చెందిన కావ్యశ్రీ అత్యున్నత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ నాగసుధారాణి తెలిపారు. ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు మహారాష్ట్రలోని ముంబైలో జరిగే బాస్కెట్‌బాల్ పోటీల్లో తెలంగాణ తరపున ప్రాతినిధ్యం వహించనుంది. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నాగసుధారాణి, వైస్‌ప్రిన్సిపల్ రవీంధర్, పీడీ వినీత్, అజీమ్ అభినందించారు.

కార్యవర్గ సభ్యులకు సన్మానం

కోరుట్ల, జనవరి 23 : పట్టణంలోని రాంనగర్ అభయాంజనేయ స్వామి అలయ కార్యవర్గ సభ్యులను మంగళవారం వేంకటేశ్వర భజన మండలి సభ్యులు, రాంనగర్ కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. దేవాలయ అవరణలో అధ్యక్షుడు టేకుల నరేష్, ఉపాధ్యక్షుడు మాడవేణి సురేష్, ప్రధాన కార్యదర్శి బొమ్మిన విజయ్, సహాయ కార్యదర్శిగా విజయ్ కోశాధికారిగా శ్రీనివాస్, సహాయ కోశాధికారిగా గాలి శేఖర్‌లు ప్రమాణ స్వీకారం చేయగా వారిని సన్మానించారు.

పాఠశాలల్లో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమం



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు

రాయికల్, జనవరి 23: మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో మంగళవారం మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాఠశాలల్లో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు బాల్య వివాహాలు, వరకట్న నిషేదం, చైల్డ్ హెల్ప్ లైన్, ఆడ పిల్లల అక్రమ రవాణా, విద్య ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ప్రత్యేకాధికారి ఎన్.శోభారాణి, సఖి లీగల్ కౌన్సిలర్ లావణ్య, అడ్మినిస్ట్రేటర్ మనీలా, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాధ, జిల్లా బాలల రక్షణ అధికారి సురేష్ పాల్గొన్నారు. రాయికల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలచే వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవులు, రమేష్, రవీందర్, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, రమాదేవి, ఉమాదేవి, సుజాత, రజిత, రాజేశ్వరి, సువర్ణ, సుమలత, పుష్పలత, సింధూరి పాల్గొన్నారు. ఇటిక్యాల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, పోషక విలువల ఉరించి తెలిపారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అంగన్‌వాడీ టీచర్లు చెరుకు పార్వతమ్మ, ఏలేటి సుజాత, ఎద్దండి, మండలోజి కవిత, సహారా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్ : బాలికలకు ఉన్నత విద్యావంతులను చేసే విధంగా తల్లిదండ్రులు చొరవ చూపాలని ఐసీడీసీ అధికారులు అన్నారు. మంగళవారం మండలంలోని జోగినిపల్లి గ్రామంలో వికసిత భారత్ సంకల్ప కార్యక్రమంలో భాగంగా చిన్నరులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని జరిపి బెటి బచావో బెటి పడావో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ దుపాల నర్సు - రాజనర్సులతో పాటు ఐకేపీ, ఐసీడీసీ అధికారు లు పాల్గొన్నారు.

మేడిపల్లి శివారులో చిరుత సంచారం

మెట్‌పల్లి రూరల్, జనవరి, 23 : మండలంలోని మేడిపల్లి గ్రామ శివారులోని రైల్వే ట్రాక్ దాటుతున్న చిరుత పులి కనిపించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత పదిహేన్ రోజుల క్రితం చిరుత మండలంలోని పలు గ్రామాల్లో కలకలం రేపిన విషయం తెలిసిందే. మంగళవారం రాత్రి మేడిపల్లి, అమ్మకపేట గ్రామ శివారులోని రైల్వే గేట్ వద్ద స్థానికుల కంటా పడగానే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా వారు పరిశీలించారు. మళ్లీ పదిహేన్ రోజులలో వ్యవధిలోనే చిరుత కనపడడంతో రైతులు, గ్రామస్థులు భయందో ళనకు గురవుతున్నారు.

డీఆర్‌వో మహ్మద్ హఫీజ్‌ద్దిన్, ఇబ్రహీం పట్నం బీట్ అధికారి రత్నాకర్‌లు సంఘటనస్థలంను పరిశీలించి స్థానికుల నుంచి వివరాలను సేకరించారు. రైతులు ఒంటరిగా పొలాలకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ ప్రదేశంలో నిఘా పెడుతామని ప్రజలు భయాందోళనకు గురికావొద్దని పలు సూచనలు చేశారు. చిరుత కనిపిస్తే సమచారం అందించాలని కోరారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

పట్టు వస్త్రాలను సమర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



పట్టు వస్త్రాలను ఆలయానికి తీసుకొస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మెట్‌పల్లి రూరల్, జనవరి, 23 : మండలంలోని బండలింగాపూర్ గ్రామ శివారులోని గండి హనుమాన్ ఆలయంలో సీతారాముల కల్యాణ వేడుకలు మంగళవారం వైభవంగా జరిపించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు దంపతులు కల్యాణంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పట్టువస్త్రాలను స్వామి వారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు పురోహితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. పురోహితులు వేదమంత్రోవాల మధ్య స్వామి వారి కల్యాణం అంగరంగ వైభంగా జరిపారు. స్వామి వారి కల్యాణంలో జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, లోక బాపురెడ్డిలతో పాల్గొని తిలకించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, స్వామి వారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. కల్యాణంలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా సౌభాగ్య కాత్యాయనిదేవి వ్రతం

మెట్‌పల్లి : మెట్‌పల్లి పట్టణంలోని పెద్దమ్మ ఆలయంలో సౌభాగ్య కాత్యాయని దేవి వ్రతాన్ని మహిళలు ఘనంగా నిర్వహించారు. పెద్దమ్మ ఆలయంలో శ్రీ కాత్యాయని దేవి వ్రతాలు, కుంకుమ పూజలు అలయ పురోహితుడు మదన్‌శర్మ అంగరంగ వైభవంగా జరిపించారు. ఉదయం నుంచి ఆలయంలో అమ్మవారికి, శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అభిషేకం జరిపి లోక కళ్యాణార్థం ప్రత్యేక పూజలు జరిపారు. ఉత్సవ మూర్తులతో భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి ఆలయంలో ఏర్పాటు చేయగా సామూహిక వ్రతాలు, కుంకుమ పూజలను భక్తులచే జరిపించారు. అనంతరం శ్రీఐశ్వర్యలక్ష్మి గోశాల తరుపున గాజుల పూజ నిర్వహించి మహిళలకు పసుపు కొమ్ము, గాజులను ప్రసాదంగా అందజేశారు. అనంతరం భక్తులు గోశాలోని ఆవులకు ఆహారం అందజేసి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కథలాపూర్, జనవరి 23 : ఈ నెల 24న అంబారిపేట, సెక్షన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ భూమేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. అంబారిపేట, తాండ్ర్యాల, గంభీర్‌పూర్, ఇప్పపల్లి, పోతారం, తుర్తి, కలికోట గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి ఒంటి గంట దాకా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. రైతులు, గృహ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

ఎండపల్లి, జనవరి 23: మండలంలోని గొడిశెల పేటలో మంగళవారం కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో వెల్గటూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 100 మందికి పరీక్షలు నిర్వహించగా 25 మందికి కంటి సమస్యలు ఉందని గుర్తించి వారిని రేకుర్తిలోని కంటి ఆసుపత్రికి ఉచిత బస్సు ద్వారా పంపించారు. వీరికి ఆపరేషన్ చేసిన తర్వాత మళ్లీ ఇంటి వద్దకు చేరుస్తామని ఆసుపత్రి వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ మెతుకు స్వామి స్వరూప, వైస్ ఎంపీపీ ముస్కు కవిత దేవెందర్‌రెడ్డి, సామ ఎల్లారెడ్డి, సిరిపురం తిరుపతి, ఏఈవో అయ్యోరి వినోద్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన

మల్యాల, జనవరి 23: మండలంలోని రాంపూర్‌లో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ముద్రించిన నూతన సంత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు

తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

గొల్లపల్లి, జనవరి 23: గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె గ్రామంలో ఆరె రాజయ్య (58) అనే గీత కార్మికుడు ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. మంగళవారం నేరెళ్ల పెద్ద రాజయ్య అనే రైతు పొలంలో తాటి కల్లు దించేందుకు చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కింద జారి పడ్డాడు. దీంతో అతని కాలు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన తోటి గీత కార్మికులు వైద్య చికిత్స నిమిత్తం జగిత్యాల జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు.

ఇద్దరు అదృశ్యం..

మల్యాల, జనవరి 23: మండలంలోని తక్కళ్లపల్లిలో పుల్ల విజయ్(14) అదృశ్యమైనట్లు ఎస్సై అశోక్ తెలిపారు. మంచిర్యాల జిల్లా హాజీ పూర్ మండలం, రాపల్లికి చెందిన విజయ్ తన తాత గారింట తక్కళ్లపల్లిలో ఉంటున్నాడు. మంగళవారం ఉదయం నుంచి కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మతిస్థిమితం లేని వ్యక్తి..

కొండగట్టు దైవదర్శనానికి వచ్చిన ఓ మతిస్థిమితం లేని వ్యక్తి సోమవారం నుంచి కనిపించడం లేదని కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన చక్కినారపు వెంకటయ్య కుటుంబసభ్యులతో కలిసి సోమవారం కొండగట్టుకు వచ్చి అంజన్న సన్నిధిలో బస చేశాడని. మధ్యాహ్నా వెంకటయ్య కనిపించకపోవడంతో అతని కుమారుడు మల్యాల పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పరామర్శ

సారంగాపూర్, జనవరి, 23 : మండలంలోని పలుగ్రామాల్లో మృతుల కుటుంబాలను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పరామరించారు. అర్పపల్లి గ్రామానికి చెందిన కుంటయ్య ప్రమాదవశత్తా గాయ పడటంతో కాలువిరిగింది. చింతల గంగాధర్ నానమ్మ మృతి చెందగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శించారు. రేచపల్లి గ్రామానికి చెందిన గంగాధరి దుబ్బయ్య ఇటీవల మృతిచెందగా కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు.వారి వెంట నాయకులు ఉన్నారు.